రాగం: మోహన

తాళం: ఆది

ఇదియే సాధనమిహపరములకును
పదిలము మాపాలి పరమపునామము

౧. కలిదోషహరము కైవల్యకరము
అలరిన మా శ్రీహరినామము
సులభము సౌఖ్యము శోభనతిలకము
పలుమారును శ్రీపతినామము

౨. నేమము దీమము నిత్యకర్మమిది
దోమటి గోవిందునినామము
హేమము శరణము యిన్నిట మాకును
ఏమేర శ్రీవేంకటేశ్వరునామము